ప్రజాశక్తి
శనివారం 13 ఏప్రిల్ 2024
1
అనంతపురం
శ్రీ సత్యసాయి







ఇంటర్ ఫలితాలు విడుదల

◆ ఉమ్మడి జిల్లా సీనియర్ ఇంటర్‌లో 77శాతం
◆ జూనియర్ ఇంటర్‌లో 59 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా ఉతీర్ణత గత ఏడాది కంటే కొంత పెరుగుదల కనిపించింది. శుక్రవారం ఉదయం ఇంటర్మీడియట్ ఫలితాలు గురించి ఆర్ఎఒ సురేష్ బాబు విలేకరులకు తెలియజేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 31,704 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు. అందులో 18,884 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. ఉమ్మడి జిల్లా ఉతీర్ణత శాతం 59.56 శాతం ఉంది. 12,820 మంది ఫైల్ అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 23,100 పరీక్షలు రాయగా అందులో 17,863 ఉతీర్ణత సాధించారు. ఉతీర్ణత శాతం 77.32గా ఉంది. ఇందులో 5,237 ఫెయిల్ అయ్యారు. జిల్లాల వారీగా చూస్తే శ్రీ సత్యసాయి జిల్లాలో జూనియర్ ఇంటర్ పరీక్షలను 9878 మంది రాయగా 5769 మంది ఉతీర్ణులు అయ్యారు. 58 శాతం ఉతీర్ణత సాధించారు. అనంతపురం జిల్లాలో 21,826 మందికి గాను 13,115 ఉతీర్ణులు అయ్యారు. 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో 7447 మంది పరీక్షలు రాయగా 5653 మంది ఉతీర్ణతతో 76 శాతం సాధించారు. అనంతపురం జిల్లాల్లో 15,653 పరీక్షలు రాయగా 12,210 మంది విద్యార్థులు ఉతీర్ణత సాధించారు. సీమియర్ ఇంటర్ లో అనంతపురం జిల్లా విద్యార్థులు 78 శాతం ఉతీర్ణత సాధించారు.

మద్యంపై నియంత్రణ

◆ అమ్మకాలపై ఆంక్షలు
◆ గతేడాది కంటే 30 శాతం అధికమవగానే బంద్
◆ ఎన్నికల వేళ మందుప్రియులు అగచాట్లు



అసలే వేసవి కాలం... ఆపై ఎన్నికల సమయం కావడంతో మందుబాబులు జోరుమీదున్నారు. సాయంత్రమైతే మందు, ముక్క ఉంటుందనుకుంటే దొరకని పరిస్థితులున్నాయి. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి కర్నాటక నుంచి తెప్పించుకోవడమో...ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకోవడమో చేస్తున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం మద్యం అమ్మకాలపై అంకుశం విధించింది. గతేడాది ఇదే నెలలో జరిగిన అమ్మకాలను పరిగణలోకి తీసుకుని ఇప్పుడు అమ్మకాలపై లిమిట్ పెట్టింది. 2023 ఏప్రిల్‌లో అమ్మకాలు పరిగణలోకి తీసుకున్నారు. ఆ నెల జరిగిన అమ్మకాలపై 30 శాతం అధికంగా అమ్మగానే మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. అనంతపురం జిల్లాలో 127 మద్యం దుకాణాలున్నాయి. వీటి పరిధిలో అంతకు ముందు కంటే 30 శాతం అమ్మకాలు అధకమవగానే మద్యం దుకాణాలు మూసేస్తున్నారు. కొన్ని చోట్ల సాయంత్రం ఆరేడులోపు అమ్మకాలు పూర్తవడంతో బంద్ చేస్తున్నారు. దీంతో రాత్రి సమయాల్లో మద్యం సేవించేందుకు వెళ్లే మందుబాటులకు మందు చిక్కడం లేదు. మద్యం దుకాణాలు ప్రభుత్వమే కావడంతో పెద్దగా సమస్యలేనప్పటికీ బార్లకు ఇదే నిబంధన పెట్టడంతో వారికి తీరని నిరాశనే మిగిల్చింది. ఎన్నికల సంఘం ఈ నిబంధన పెట్టకుంటే బార్లలోనూ పెద్దఎత్తున అమ్మకాలు సాగేవని, వారికి కూడా గతేడాది నిబంధన పెట్టడంతో ఆదాయం పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఏప్రిల్‌లో మద్యం పూర్తి స్థాయిలో అందుబాటులోలేక అమ్మకాలు తక్కువ జరిగాయంటున్నారు. దాన్ని పరిగణలోకి తీసుకుని నిబంధన పెట్టడంతో ఈసారి ఆదాయం ఎక్కువ ఉంటుందనుకున్న లేకుండాపోయిందని బార్ల యాజమానులు వాపోతున్నారు.

బయట నుంచి దిగుమతి

ఎన్నికల సమయం కావడంతో సాయంత్రమయ్యే సరికి మందు పంపిణీ చేపట్టాల్సి ఉంటుంది. దీని కోసం నాయకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పక్క రాష్ట్రమైన కర్నాటక నుంచి కూడా తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు పట్టుబడిన ఘటనలు పెరుగుతున్నాయి. అన్ని సరిహద్దుల్లోనూ పోలీసు పహారాను ఏర్పాటు చేసియున్నారు. దీంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటై ఉన్నాయి. జిల్లాలో రెండు రోజుల క్రితం గుంతకల్లులో ఒక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ మద్యమే 96 బాటిళ్ల నిలువ ఉంచుకుని పట్టుబడ్డాడు. అంతకు మునుపు అనంతపురంలోనే బిఎస్ఎఫ్ జవాను ఒకరు మద్యం డంప్‌ను నిలువ ఉంచుకుంటే పట్టుకున్నారు. ఇలా ఏదోక చోట మద్యం నిలువలను పోలీసులు పట్టుకుంటున్నారు. అయితే పట్టుకుండా తప్పించుకుని నిలువ ఉన్నవి ఇంకా ఉండే అవకాశాలూ ఉన్నాయన్న అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమవుతోంది.





పేదలు నిర్మించిన ఇళ్లను కూల్చివేస్తున్న నగర పంచాయతీ సిబ్బంది



జెసిబిలతో పునాదల తొలగింపు

పెనుకొండలో పేదల ఇళ్లు కూల్చివేత

◆ అధికారుల కర్కశం ◆ కోర్టు ఉత్తర్వులనూ లెక్కచేయని వైనం

ప్రజాశక్తి-సోమందేపల్లి

పెనుకొండలో అధికారులు మరోసారి పేదలపై కర్కశత్వాన్ని ప్రదర్శించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వండి మహాప్రభో అంటూ వేడుకున్నా పట్టించుకోని అధికారులు పేదలు వేసుకున్న నివాసాలను మాత్రం జెసిబిలు పెట్టి మరీ కూల్చివేశారు. పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డు సర్వేనెంబర్ 668లో పేదలు నిర్మిస్తున్న ఇళ్ల కట్టడాలు, పునాదులను శుక్రవారం నాడు అధికారులు జెసిబిలతో తొలగించారు. తహశీల్దార్ విజయరామరాజు, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, సిఐ యుగంధర్‌లు దగ్గరుంచి నగర పంచాయతీ, రెవెన్యూ సిబ్బందితో వీటిని కూల్చివేయించారు. పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఇళ్లు లేని నిరుపేదలు తమకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని గత కొన్ని నెలలుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు పలు సందర్భాల్లో వినతి పత్రాలు సమర్పించారు. సచివాలయాల్లో సైతం అర్జీలు ఇచ్చారు. అర్జీలు చేసుకుని నెలలు గడుస్తున్నా ఇళ్ల స్థలాలు రాకపోవడంతో పేదలు సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో మడకశిర రోడ్డులోని 668 సర్వే నంబర్ ప్రభుత్వం భూమిలో భూ స్వాధీన ఉద్యమం నిర్వహించారు. అక్కడ గుడిసెలు మిగతా 3లో

వడదెబ్బపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ వార్త 2లో

పకడ్బందీగా ఈవీఎంల

ర్యాండమైజేషన్

జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మొదటి విడత ఇవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్‌సైట్‌లో పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్ బాబు తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఈవీఎంలను నిర్దేశిత వెబ్‌సైట్‌లో మిగతా 3లో



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

వడదెబ్బపై అప్రమత్తత అవసరం

ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి - కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎండ వేడిమి అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలే అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ డా॥వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం వడగాలులు (హీట్ వేవ్), వేసవి ముందస్తు ప్రణాళిక, నీటి సరఫరా, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ నేపథ్యంలో ఏం చేయాలి.. ఏం చేయరాదు.. అనే వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అందించిన జాగ్రత్తలను అన్ని పాఠశాలలు, హాస్టళ్ళు, విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో అతికించాలన్నారు. ఆస్పత్రులు, సీహెచ్‌సీల్లో ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. 108, 104 వాహనాల్లో కూడా ఒఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలన్నారు. వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 11 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా, అంగన్వాడీ కేంద్రాల్లో కుండలను ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు నీరు ఇచ్చి పంపించేలా తల్లిదండ్రులకు తెలిపాలన్నారు. ఏం చేయకూడదు అనే దానిపై హోర్డింగ్స్, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లో కూడా ఒక హోర్డింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో మంచినీటికి ఎలాంటి ఇబ్బంది ఉండరాదన్నారు. నీటి నిల్వలపై నిత్యం పరిశీలన చేయాలన్నారు. తాగునీటి సమస్యలకు సంబంధించి కంట్రోల్ రూమ్‌కు ఫోన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలోని ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. గ్రామపంచాయతీల్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను నీటితో నింపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్డీ పీవీఎస్ఎన్ మూర్తి, డిపిఒ ప్రభాకర్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఎస్డీసీ ఆనంద్, డీఎంహెచ్ఒ డా॥ఈబి.దేవి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ ఎడీ వివేకానంద స్వామి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, హెచ్ఎల్సీ ఎస్ఈ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న డా॥గఫూర్

28న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-అనంతపురం

డా॥కెఎస్ఆర్ గఫూర్ హాస్పిటల్స్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ డా॥అబ్దుల్ రజాక్ గఫూర్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉచిత ఖత్న(ఒడుగులు) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డా॥గఫూర్ తెలియజేశారు. పాతూరు గఫూర్ కాలనీలో ఈ కార్యక్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ముస్లిము కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డా॥గఫూర్, హాఫిజ్, సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు.

ఉపాధి వేతనం రూ.300

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని పసులూరు గ్రామపంచాయతీ కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అంబుడ్స్‌మెన్ డా॥జోగి మధుసూదన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ దినసరి సగటు వేతనం రూ.272 నుంచి రూ.300కు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ మేరకు రూ.300తో కొలతలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో పోలేరయ్య, టిఎ పద్మ, ఎఫ్ఎ జయరాములు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కేశవ్‌ను గెలిపించండి

పయ్యావుల కుమారులు విక్రమసింహ, విజయసింహ

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఉరవకొండ అభివృద్ధిని కాంక్షించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని ఆయన కుమారుడు పయ్యావుల విక్రమ సింహ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం నాడు ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు, మెరమెట్ల గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ప్రజలపై భారాలు వేస్తూ పాలన సాగిస్తున్న వైసిపికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

15 మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గాండ్లపెంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపిపి జగన్మోహన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఎంపిడిఒ కె.రామా నాయక్ తెలిపారు. ఎంపిడిఒ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తాగునీరు, విద్య, వైద్యం, ఐసిడిఎస్, పిఆర్ సమస్యలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి మండల అధికారులు, జడ్పిటిసి సభ్యులు, మండల కో ఆప్షన్ సభ్యుడు, ఎంపిటిసీలు, సర్పంచులు,

వైసిపి అభ్యర్థుల ప్రత్యేక పూజలు

పుట్టపర్తి : కొత్తచెరువు పట్టణంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి, సతీమణి అపర్ణరెడ్డి, హిందూపురం వైసిపి ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కు తీర్చుకోవడానికి ముందుగా వారు స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి భారీ ర్యాలీగా ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, వడిబియ్యం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డిని, ఎంపీగా బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో సిఎం జగన్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, మాజీ జడ్పిటిసి మహాలక్ష్మి, వైసిపి నాయకులు దాల్‌మిల్లు సూరి, వాల్మీకి శంకర్, శ్యాంసుందర్‌రెడ్డి, నాగభూషణ, అంగడి సత్తి, శంకర, వెంకట్రాముడు, రఘునాథరెడ్డి, కృష్ణమూర్తి, కేశవ, సోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రామ్‌లక్ష్మణ్

నేడు టిడిపిలోకి రామ్,లక్ష్మణ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న రామ్‌లక్ష్మణ్‌లు శనివారం నాడు టిడిపి చేరనున్నారు. గత ఐదేళ్లగా వైసిపి ప్రభుత్వంలో పుట్టపర్తి అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. దీంతో మనస్తాపం చెంది ప్రజల కోసం టిడిపిలో చేరుతున్నామని తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తమ అనుచరులతో కలిసి చేరుతున్నట్లు తెలియజేశారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల్లో బైక్, ఆటో ర్యాలీలు ఉంటాయన్నారు. 11 గంటలకు పుట్టపర్తిలోని హనుమాన్ సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. టిడిపి శ్రేణులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఓటు అడిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా..?

వైసిపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

చంద్రబాబు నాయుడు తన 14 సంవత్సరాల పాలనలో ఆయన చేసిన మంచిని వివరించి ఓట్లు అడిగే ధైర్యం ఆయనకు ఉందాని ఉరవకొండ వైసిపి అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిధిలోని షెక్షానుపల్లి, షెక్షానుపల్లి తండా, రాచర్ల, కోనాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విశ్వేశ్వరరెడ్డి ఇంటింటా తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ప్రజల్ని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలోనే పైసా అవినీతి లేకుండా సంక్షేమపథకాలను ప్రజలకు అందించామని తెలియజేశారు. పేదల అభ్యున్నతి వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలిచిన పయ్యావుల కేశవ్ ఈ ఐదేళ్ళప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సీజన్లో మాత్రమే కనిపించే సీజనల్ ఎమ్మెల్యే పయ్యావులకు ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి ఓటమి భయం : ప్రణయ్‌రెడ్డి

బెళుగుప్ప : వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి టిడిపికి ఓటమి భయం పట్టుకుందని వైసిపి జోనల్ ఇన్‌ఛార్జి ప్రణయ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో విజయ సంకల్ప యాత్రను చేపట్టారు. ఎర్రతాత దేవాలయం నుంచి బైకుల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు అండగా ఉంటున్న వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, వైస్ ఎంపిపి పుష్పావతి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచి ప్రకాష్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, శివారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వైస్ సర్పంచి వన్నూరుసాబ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

వైసిపి గెలుపునకు సమిష్టిగా కృషిచేస్తాం

కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఎన్నికల్లో అందరి సహకారంతో వైసిపి గెలుపు కోసం పని చేస్తానని ఎన్నికల ఇన్‌ఛార్జి పూల శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అధిష్టానం కదిరి ఎన్నికల ఇన్‌ఛార్జిగా పూల శ్రీనివాసురెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్, మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. నాపై నమ్మకంతో ఎన్నికల బాధ్యతలు అప్పగించినందుకు నియోజకవర్గంలో పార్టీని గెలిపించి సిఎం జగన్‌కు కానుకగా ఇస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, నాయకులు పరికి సాదిక్ భాషా, వేమల ఫయాజ్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పూల శ్రీనివాసరెడ్డి

నల్లమాడలో వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి

పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం నల్లమాడలో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. నన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నల్లమాడ క్రాస్ రోడ్డులో ప్రారంభమై ఎండిఒ కాలనీ, హమాలీ కాలనీ, బాలాజీ పాఠశాల కాలనీ, బస్టాండ్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. వైసిపి అధికారంలోకి వస్తేనే మరిన్ని పథ కాలు అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణసుమన్‌రెడ్డి, పరకాల రామాంజనే యులు, కుళ్లాయినాయక్, ఉద్దండం సుధాకర్, రమణ, సూర్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల ర్యాండమైజేషన్

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఈవీఎంలు, వివి ప్యాట్స్‌ల ర్యాండమైజేషన్‌ను పకడ్బందీగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఈవిఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఇఒ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు,


రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను చేపట్టామన్నారు. ముందుగా అనంత పురం పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన ర్యాండమైజేషన్ చేపట్టామన్నారు. అనంతరం జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ చేపట్టి పూర్తి చేశామన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ విజయ్ భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్‌తో పాటు వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో గల చిత్రావతి గుట్టపై కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పుట్టపర్తి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని చిత్రావతి గడ్డపై నివాసం ఉంటున్న సయ్యద్ ముస్తఫా భార్య సయ్యద్ శానాభేగం దంపతుల కుమారుడు సయ్యద్ ఆదిల్‌బాషా (23)ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఇతన తరచూ కడుపునొప్పితో బాధపడు తుండేవాడు. శుక్రవారం నాడు కడుపునొప్పి ఎక్కువ కావడంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించి ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు యువకుడు మృతి చెందారుడు.


ఆత్మహత్య చేసుకున్న ఆదిల్‌బాషా (ఫైల్‌ఫోటో

విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-నార్పల


ప్రచారం నిర్వహిస్తున్న బండారుశ్రావణిశ్రీ

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. శుక్రవారం మండల పరిధిలోని దుర్గం, సిద్దలాచర్ల, గొల్లపల్లి, కమ్మకొట్టాల, మాలవాండ్లపల్లి, దుగుమర్రి, గ్రామాల్లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడుతో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజనేయులు, పిట్టు రంగారెడ్డి, ఆలం నాగర్జున నాయుడు, ఎర్రినాగప్ప, ఆకుల అనిల్, ఆకుల రవితేజ, జనసేన రామకృష్ణ, రాము, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని విజయనగర కాలనీలో శింగనమల నియోజకవర్గం కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని గెలిపించాలని కోరుతూ ఆమె సోదరి బండారు కిన్నెరశ్రీ శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పాలన కొనసాగుతుందని తెలియజేశారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా అందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి శ్రావణిశ్రీ గెలిపించాలని కోరారు

కియా బస్సు-ఆటో ఢీ

పలువురికి గాయాలు

ప్రజా శక్తి-పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని ధర్మవరం- గోరంట్ల ప్రధాన రహదారిలో పెడబల్లి గ్రామం వైపు వెళుతున్న ఆటోను కియా కంపెనీకి చెందిన బస్సు వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గుంతపల్లి నిషా డిజైన్స్ నుంచి విధులు ముగించుకుని కార్మికులతో ఎనుములపల్లికి వెళుతున్న ఆటోను వెనుక వైపు నుంచి కియా బస్సు ఢీకొంది. దీంతో ఆటో ఒక్కసారిగా పల్టీలు కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న మహిళ కార్మికులు పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని పుట్టపర్తి రూరల్ ఎస్ఐ కృష్ణమూర్తి పరిశీలించారు.

మొదటి పేజి తరువాయి

పెనుకొండలో పేదల ఇళ్లు కూల్చివేత

వేసుకున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులు పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించంతో హైకోర్టును ఆశ్రయించారు. పేదల సమస్యలను పరిష్కరించాలంటూ హైకోర్టు సైతం తీర్పును ఇచ్చింది. ఈ నేపథ్యంలో గత నెలలో పేదలు ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అధికారులు కక్ష పూరితంగా వ్యవహరించి పేదలో ఎంతో ఖర్చు చేసి, శ్రమపడి నిర్మాణం చేసుకున్న వాటిని జెసిబిలు తీసుకుని వచ్చి తొలగించారు.

కూల్చివేతలు అన్యాయం : వ్యకాసం

పేదల ఇళ్ల కూల్చివేత విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, వెంకటరాముడు, నాయకులు రమేష్ తదితరులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకున్నారని, అయితే వాటిని అధికారులు పట్టించుకోలేదన్నారు. పేదలు భూస్వాధీనం ఉద్యమం చేసి గుడిసెలు వేసుకున్నారని చెప్పారు. పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు తొలగించడం అత్యంత దుర్మార్గం అన్నారు. పేదలకు న్యాయం చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను అమలు చేయాలని పలు సందర్భాల్లో అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. అధికారులు హైకోర్టు ఉత్తర్వులు పట్టించుకోకుండా పేదలు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాల కట్టడాలను తొలగించడం అక్రమం అన్నారు. అధికారుల కోర్టు ధిక్కరణను కోర్టు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పకడ్బందీగా ఈవీఎంల ర్యాండమైజేషన్

మొదటి విడత ఇవిఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాండమైజేషన్ వల్ల అసెంబ్లీకి సంబంధించిన ఆరు నియోజకవర్గాలు, పార్లమెంటుకు సంబంధించిన ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన సెంట్రల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్, వివి పాట్స్‌ను ఆన్‌లైన్‌లో పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో వెంకట శివసాయి రామిరెడ్డి, కలెక్టర్ ఎన్నికలు విభాగం అధికారి మైనుద్దీన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, బిజెపి ప్రతినిధి బి.అమర దేవేంద్ర, బీఎస్పీ అధ్యక్షుడు ఎ.సుబ్బరాయుడు, దండు నాగరాజు, వైసిపి జనరల్ సెక్రటరీ బిఆర్.వేణుగోపాల్ రెడ్డి, పెద్దన్న, రామకృష్ణ నాయకులు పాల్గొన్నారు.

12వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

ఎన్నికల విధులకు కేటాయించిన 12 వేల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత నియోజకవర్గాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కొండయ్య, ధర్మవరం ఆర్డీవో వెంకట శివసాయి రెడ్డి జిల్లా ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణే లక్ష్యం సంబంధిత అధికారులు పనిచేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈనెల 18 తరువాత పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని పైస్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 24,25వ తేదీలలో ఎన్నికల అబ్జర్వర్లు జిల్లాలో పర్యటించునన్నారని తెలిపారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకష్ణ, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, మడకశిర ఆర్డీవో గౌరీశంకర్ పాల్గొన్నారు.

ఇసుక, కల్తీ మద్యంతో రాష్ట్రం లూటీ : టిడిపి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి ఇసుక, కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని లూటీ చేశారని టిడిపి నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలు నెరవేర్చలేదన్నారు. మద్యపాన నిషేధం తుంగలో తొక్కాడన్నారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారని, 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచి రూ.64 వేల కోట్లు భారం మోపాడన్నారు. వ్యవసాయ మీటర్ల పేరుతో రూ.15 వేల కోట్లు దోపిడీ చేశారన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ రూ.1,14,664 కోట్ల నిధులను దారి మళ్లించారు. భూములు, ఇసుక, గంజాయి, ఎర్ర చందనం తదితర వాటిలో జగన్, అతని ముఠా కలిసి రూ.8,23,600 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. కేంద్రం మెడల వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి నేటికీ ఆచరణలోకి తీసుకురాలేదన్నారు. ఏపీలో అక్రమ ఇసుక రవాణాతో రూ.50 వేల కోట్లు లూటీ చేశారన్నారు. ఇసుక లభించక ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకా పక్క రాష్ట్రలకు వెళ్లాల్సిన దుస్థితిని తీసుకోచ్చారు. నేడు సిమెంట్ ధరలతో ఇసుక పోటీ పడుతుదన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు ఆంధ్రలో ఉన్నాయన్నారు. అందరికీ అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ఎత్తేశాడన్నారు. చివరకు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రను చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్ర బాబుతోనే సాధ్యం అన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, నాయకులు అమర్నాథ్, రాము, శీన, దుర్గా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం టౌన్, సబ్ డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ముదిరెడ్డిపల్లి సెక్షన్ పరిధిలోని కొట్నూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొల్లకుంట, కొట్నూర్, చిన్న గుడ్డంపల్లి, పెద్దగుడ్డంపల్లి, నందమూరి నగర్, కగ్గల్లు, ఎం.బీరేపల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. హిందూపురం పట్టణంలో 33/11 కెవి ఇండోర్ విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని పాండురంగ నగర్, కంసల పేట, అంబేద్కర్ నగర్, కోట, రైల్వేస్టేషన్ రోడ్డు, బాలాజీ సర్కిల్, ముక్కడిపేట, నేతాజీనగర్, బిఎల్.రోడ్డు, వీడీ.రోడ్డు, కోర్టు ప్రాంతంతో పాటు అబాద్ పేట, మైయిన్ బజార్, ఆజాద్ నగర్, సత్యనారాయణ పేట, ఎంఎఫ్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా ప్రాంత ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

వైసిపిలో పలు కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

తాడిపత్రి మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన నాగరాజు, శ్రీరాములు, రమణయ్య, హర్షవర్ధన్, పుల్లయ్య కుటుంబాలతో పాటుగా మరో 5 కుటుంబాలు టీడీపీని వీడి వైసిపిలో చేరారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్.జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివద్ధి పనులకు ఆకర్షితులమై వైసిపిలో చేరామన్నారు.

కెజిబివిలో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

బుక్కరాయసముద్రం కేజీబీవీ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్ఓ నాగమణి తెలియజేశారు. 2023-24 సంవత్సరానికి గాను మొదటి సంవత్సరంలో 37 మంది, రెండో సంవత్సరంలో 25 మంది పరీక్షలకు హాజరు అయ్యారన్నారు. మొదటి సంవత్సరంలో 27 మంది, రెండో సంవత్సరంలో 25 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో 73 శాతం, రెండో సంవత్సరం వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో టి.నాగమణి 473, ద్వితీయ సంవత్సరంలో సౌదామని 922 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారన్నారు.

తపోవనంలో 'ఇంటింటికీ వైసీపీ'

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం అర్బన్ పరిధిలోని ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలోని తపోవనంలో శుక్రవారం నాడు 'ఇంటింటికీ వైసీపీ' కార్యక్రమం కొనసాగింది. నాలుగున్నరేళ్లుగా అనంతపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ శ్రేణులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఓ పెద్దాయన్ను ఎంఎల్ఏ ఓటు అభ్యర్థించగా గతంలో జన్మభూమి కమిటీ సభ్యుల కాళ్లు పట్టుకున్నా పింఛన్ రాలేదని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత వాలంటీర్ ద్వారా కొత్త పింఛన్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : పల్లె సింధూర

ప్రజాశక్తి-ఓబుళదేవర చెరువు

చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని, వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఓటర్లను కోరారు. మండల పరిధిలోని డబూరువారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను కోరారు. పుట్టపర్తి నియోజవకర్గం అభివృద్ధికి తమ కుటుంబం శక్తి వంచన లేకుండా భవిష్యత్తులోనూ కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్ట ఓబుల్‌రెడ్డి, టిడిపి జిల్లా అధికారి ప్రతినిధి వల్లపు సోమశేఖర్, ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచి శంకర్ రెడ్డి, రేణుకబాయి, పీట్ల సుధాకర్, ఆరిఫ్ ఖాన్, డాక్టర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి పల్లె సింధూర


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వీరాంజినేయులు

పాలనలో తేడాను గుర్తించండి
ఎం.వీరాంజినేయులు

ప్రజాశక్తి-పుట్లూరు

గత టిడిపి పాలనకు ప్రస్తుత వైసిపి పాలనకు తేడాను గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని శింగనమల వైసిపి అభ్యర్థి ఎం.వీరాంజనేయులు తెలియజేశారు. శుక్రవారం నాడు యల్లనూరు మండలం కోడుమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం, బొప్పేపల్లి, వాసాపురం, కూచివారిపల్లి గ్రామాల్లో " మన ఊరికి మన వీరా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలను నేరుగా అందించిన ఘనత వైస్సార్సీపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోనుగుంట్లకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండల పరిధిలోని నాగలగుబ్బ, నక్కలపల్లి, మర్తాడు, దామానుపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు శుక్రవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివద్ధి చేయగలిగే నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ధర్మవరం అభివృద్ధి గోనుగుంట్ల సూర్యనారాయణతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, దేవేంద్రనాథ్ రెడ్డి, నెట్టెం భాస్కర్, రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, జయకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి చేసింది శూన్యం
కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి


దాదిరెడ్డి మాధసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి నియోజకవర్గ అభివద్ధికి ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, టిడిపి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారులన్నీ గుంతల మయం అయ్యాయన్నారు. వాటిని మరమ్మతులు చేయించాలన్న ఆలోచన ఎమ్మెల్యేకు లేక పోవడం శోచనీయమన్నారు. అమడగూరు, ఓడిసి, నల్లమాడ మండలాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే గత ఐదు ఏళ్లుగా దొంగచాటుగా సత్యసాయి తాగునీటి పథకం ద్వారా నీరు దొంగలించడం సిగ్గుచేటు అన్నారు. యువతకు ఉపాధి కల్పనకు ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్పలేదన్నారు. ఎన్నికల సమయంలో 193 చెరువులకు నీరు అందిస్తామని ఉత్తుత్తి భూమిపూజ చేసి ప్రజలను ఎమ్మెల్యే మోసం చేస్తున్నాడన్నారు. మంత్రిగా పనిచేసిన పల్లె రఘునాథ్ రెడ్డి సైతం నియోజకవర్గ అభివద్ధికి పాటుపడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భతి, యువతకు పరిశ్రమ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. అర్హులందరికీ ఐదు లక్షలతో ఇందిరమ్మ గహాలు నిర్మిస్తామన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తప్పనిసరి
జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ సూచించారు. శుక్రవారం నాడు కళ్యాణదుర్గం, కందుకూరు మండలాల్లో ఆర్డీవో రాడి సుస్మిత, డీఎస్పీ బి.శ్రీనివాస్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ముందుగా కంబదూరు పావగడ కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి రోజుకు ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కందూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ బూత్‌లను పరిశీలించి అక్కడి సౌకర్యాలపై ఆర్డీవో, డీఎస్పీ, పీవోలతో అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పోలింగ్ పోలింగ్ బూత్‌ల్లో మౌలిక వసతులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవా లన్నారు.


కంబదూరులో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి


ఇఒఆర్‌డికి వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

గుండెపోటుతో మృతిచెందిన గన్నెవారిపల్లి పంచాయతీ కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక ఇఒఆర్‌డి జిలాన్‌బాషాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గన్నెవారిపల్లి పంచాయతీలో రాజు పారిశుధ్య కార్మికునిగా పని చేస్తూ గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. కుటుంబ పెద్ద మృతిచెందడంతో భార్య, ఇద్దరు కుమార్తెల జీవనం దుర్భరంగా మారిందన్నారు. కావున కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కాగా పంచాయతీ పారిశుధ్య పనుల్లో పనిచేసే కార్మికులకు పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు లేనందున వారు ఆకస్మికంగా మరణిస్తే ఎలాంటి ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్మోహన్‌రెడ్డి, ప్రసాద్, అంజి, శ్రీరాములు, సంధాబాయి, లక్ష్మీబాయి, తదితరులు ఉన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం : వైవిఆర్


మహిళలతో మాట్లాడుతున్న వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా బాచుపల్లి బాట సుంకులమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వన్నేదొడ్డి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీలో చేరాయి. తర్వాత ఊబిచెర్ల లో ఎన్నికల ప్రచారంలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గ్రామాల్లో సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చి పాలనను గ్రామాల చెంతకు చేర్చారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.68లక్షల కోట్లు అందించారన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసిన సీఎం జగన్ కు మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో నాయకులు సిబి.మంజునాథరెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, బేడల లక్ష్మీదేవి, చిదంబరి, డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, బేడల వెంకట రాముడు, సివి.రంగారెడ్డి, కౌన్సిలర్లు వరద,ఫారూఖ్, వాల్మీకి శివ, నాయకులు రంగారెడ్డి, రామరంగారెడ్డి, శీనప్ప, బి.రమేష్ రెడ్డి, వై.సుభాష్ రెడ్డి, సి.మల్లయ్య యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, ఎం.రంగస్వామి, నారాయణస్వామి, శంకర్ రెడ్డి, రామకష్ణ, కరిడికొండ శివ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం దుర్మార్గం

ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్

ప్రజాశక్తి-వజ్రకరూరు

వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనే అనాలోచిత నిర్ణయం దుర్మార్గమని ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలకు రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తొత్తులుగా మారాయన్నారు. రాష్ట్రంలో రైతులకు వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల ఏమీ చేయకపోగా తీవ్ర ఆర్థికభారాన్ని మోపే విధంగా చర్యలు చేపట్టడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు రైతులకు మంచి చేయాలేతప్ప అన్యాయం చేసే చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఆనాలోచిత నిర్ణయాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.


కెటిఎస్ డిగ్రీ కళాశాల తనిఖీ


విద్యార్థులతో మాట్లాడుతున్న జెడి నాగలింగారెడ్డి

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రతి తరగతి గదితోపాటు ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం కళాశాలలో నిర్వహిస్తున్న రికార్డులు, ఓటిఎల్‌పి నిర్వహణ, ముఖ గుర్తింపు హాజరు విధానం అమలవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధ్యాపక బృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరంలో కళాశాల న్యాక్ సందర్శనకు వెళ్లనున్నట్లు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కళాశాలకు 'ఏ' గ్రేడ్ సాధించడానికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ రఘురామమూర్తికి సూచించారు.

వలసలతో 'వైవిఆర్' గుండెల్లో గుబులు

అవకాశమివ్వండి..అండగా ఉంటాం..-టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా,గుమ్మనూరు


టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-గుంతకల్లు

సైకో సిఎం జగన్‌రెడ్డి అసమర్థ పాలనతో ప్రజలు విసుగుచెంది టిడిపిలోకి వలసలు వస్తుంటే స్థానిక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకట్రామిరెడ్డి గుండెల్లో గుబులు పుడుతోందని టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, గుమ్మనూరు జయరామ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 10, 12, 17వ వార్డుల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కథలవీధిలో 300 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు విసుగుచెందారన్నారు. ఉత్తుత్తి బటన్ నొక్కే సిఎం జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు కసితో ఉన్నారన్నారు. ఆయన బాటలోనే స్థానిక ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి నడుస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూతురు, అల్లుడు, బావమరిది, ఆయన అనుచరగణం పేదల ఇళ్ల స్థలాలను కబ్జాలు చేయడమే కాకుండా ఇసుక దోపిడీతో రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని, అప్పుడు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందుతుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆరునెలల్లో బుడగజంగాల సామాజికవర్గం ప్రజలకు ఇళ్లస్థలాలు, ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తనపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, టిడిపి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందు, నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, కెసి.హరికుమార్, మూష్టూరు తిమ్మప్ప, ముష్టూరు భాస్కర్, ప్రతాప్‌నాయుడు, మస్తాన్‌యాదవ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, మణికంఠ పాల్గొన్నారు.

చాగల్లు రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప


రైతుసంఘంలో చేరిన వారితో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండలంలోని చాగల్లు రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసి సాగుకు వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు నల్లప్ప, జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అమ్మలదిన్నె గ్రామానికి చెందిన ఆంజనేయులు, జానపద కళాకారుడు నల్లప్ప, రామాంజి, ఈశ్వరయ్య, రామకోటి కాలనీకి చెందిన నారాయణస్వామి, పెద్దపప్పూరులోని 15 కుటుంబాలు శుక్రవారం సిపిఎం అనుబంధ రైతుసంఘంలో చేరారు. ఈ సందర్భంగా నల్లప్ప వారికి సిపిఎం జెండాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో చాగల్లు రిజర్వాయర్ ఉన్నా నిరుపయోగంగా ఉందన్నారు. నీటిని నిల్వ చేయలేక, రైతులకు ఉపయోగం లేకుండా పోతోందన్నారు. సాగునీటి కాలువలను పూర్తి చేస్తే దాదాపు 2500 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. వెంటనే ఉన్నతాధికారులు, ప్రభుత్వాలు స్పందించి రిజర్వాయర్ కాలువలను పూర్తి చేసి సాగుకు నీరివ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, పనులు చేసే చోట కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ప్రజాసంఘాలను కలుపుకుని ధర్నా చేస్తామని హెచ్చరించారు. అలాగే త్వరలో రానున్న ఎన్నికల్లో మండలానికి ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వాలి

సిఐటియు ఆధ్వర్యంలో అదనపు కమిషనర్‌కు వినతి


అదనపు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు పెంచిన 21 వేలు, డ్రైవర్లకు 24,500 వేల వేతనాలను వెంటనే ఇవ్వాలని మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్ హరిబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే కార్మికులకు రూ.21వేలు, డ్రైవర్లకు రూ.24,500 ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇంత వరకూ పెంచిన వేతనాలు ఇవ్వలేదన్నారు. అలాగే కోవిడ్, మలేరియా గార్బేజ్ కార్మికులకు రూ.15వేలు ఇస్తామని, ఇపిఎఫ్, ఇఎస్ఐ వంటివి అమలు చేస్తామని, క్లాప్ ఆటో డ్రైవర్లకు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే 50 మంది అనంతపురం పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని చెప్పి మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె విరమణ చేయించారన్నారు. అయితే సమ్మె విరమణ చేసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికే గతం నుంచి ఇప్పటి వరకూ రెగ్యులర్ కార్మికులు దాదాపు 188 మంది రిటైర్ అయితే ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 30వతేదీకి 12 మంది రిటైర్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈనేపథ్యంలో ఉన్న కార్మికులక పనిభారం పెరుగుతోందన్నారు. కావున వెంటనే కమిషనర్ మేఘ స్వరూప్ స్పందించి నూతన కార్మికులను నియమించాలని కోరారు. ఆయా సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 15వ తేదీన మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.ముత్తురాజు, ఎం.నల్లప్ప, నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారి ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, కమిటీ సభ్యులు శ్రీనివాస్‌మూర్తి, నాగేంద్ర, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.



నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

నగదు సీజ్

అనంతపురం క్రైం : ధర్మవరం పట్టణం రాజేంద్రనగర్‌కు చెందిన నారాయణస్వామి కుమారుడు శివకుమార్ నుంచి రూ.లక్ష స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఆర్.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం స్థానిక రుద్రంపేట్ సర్వీసు రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఆ సమయంలో వచ్చిన నారాయణస్వామి కారును తనిఖీ చేయగా రూ.లక్ష పట్టుబడినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు సీఐ తెలిపారు.



చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

చెక్‌పోస్టు ఆకస్మిక తనిఖీ

డి.హీరేహాళ్ మండలం హులికల్ చెక్ పోస్టును జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్‌పోస్టు గుండా వెళ్లిన వెహికల్ మూవ్మెంట్ రిజిష్టర్ ను పరిశీలించారు. ఎన్నికల వేళ... అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. కర్నాటక లిక్కర్, డబ్బు, ఎన్నికల తాయిలాలకు సంబంధించిన వస్తువులు అక్రమ రవాణా జరగకుండా తనిఖీలతో అడ్డుకట్ట వేయాలన్నారు.

పలువురు వైసిపిలో చేరిక



పార్టీలో చేరిన వారితో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం : రాప్తాడు మండలం పాలచెర్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపిలో చేరారు. వైసిపిలో చేరిన 8వ వార్డు మెంబర్ దేవర ఎర్రిస్వామి, చిట్రా బాలరాజు, బంగారు ముత్యాలు, బంగారు మూర్తి, చెరుకూరి నాగేంద్ర, కురుబ రంజిత్, ఎం.పవన్‌కుమార్‌కు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జె.రామాంజి వైసీపీలో చేరారు.

కూటమికి ఎంఆర్‌పిఎస్ మద్దతు

పామిడి : వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి ఎంఆర్‌పిఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వైకె.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే మాదిగల ఆకాంక్ష నెరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో ఉన్న టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ కుమారుడు ఈశ్వర్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి బిసిఆర్.దాస్, జిల్లా అధ్యక్షుడు హరిగోపాల్, కదిరప్ప, మధు, సునీతమ్మ, నరసింహులు, నాగరాజు, హరి ప్రసాద్, రామాంజనేయులు, కుమారస్వామి, లాలెప్ప, ఎద్దులపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

రాయదుర్గం : ఓటుహక్కు వినియోగంపై తహశీల్దార్ చిట్టిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కు వినియోగంపై కలిగే లాభాల గురించి వివరిస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో పోలీసు ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, పట్టణ పేదరిక నిర్మూలన పథకం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్‌బాబు, తహశీల్దార్ చిట్టిబాబు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మనూరు ఈశ్వర్

ప్రజాశక్తి-పామిడి

కూటమి అభ్యర్థిగా గుంతకల్లు నియోకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌ను గెలిపించాలని ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని దేవరపల్లి, కాలాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి జయరామ్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పామిడిలోని పార్టీ కార్యాలయంలో క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్రిమల ప్రభాకర్, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవకుమార్, ఆర్.ఆర్.రమేష్, కొట్టం మాలిక్, జనసేన ధన, బొమ్మ మోహన్, సుంకప్ప, నల్లబోతుల శీన, శ్రీరాములు, స్టేషన్ సుంకిరెడ్డి, కొండాపురం శీన, నిమ్మకాయల శీన, నిమ్మకాయల ప్రసాద్, కొట్టాల ఓబులేసు, చంద్ర ఆచారి, పోతులూరి ఆచారి, కొండాపురం రవి, కొండాపురం మధు, మారన్న, హోటల్ గోవిందు, సత్య రాయల్, రాజేష్‌నాయక్, రమేష్‌నాయక్, పాళ్యం శేఖర్, పి.సుధాకర్‌యాదవ్, రమేష్, కృష్ణమూర్తి, జి.సుధాకర్‌యాదవ్, వెంకటేష్, వెంకిరెడ్డి, నారాయణస్వామి, రమేష్ యాదవ్, గోపాల్ యాదవ్, గంపమల్లయ్య పాల్గొన్నారు.

తండ్రి చెంతకు పారిపోయిన విద్యార్థి



తప్పిపోయిన బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నార్పల

పాఠశాల నుంచి పారిపోయిన విద్యార్థిని ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం తండ్రికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని కేశేపల్లి గ్రామంలో ఉన్న శాంతి విద్యానికేతన్‌లో 8వ తరగతి చదువుతున్న ప్రశాంత్‌కుమార్ ఉగాది సెలవులకు స్వగ్రామం తొండపాడుకు వెళ్తున్నానని ఉపాధ్యాయులకు తెలిపి వెళ్లాడు. మూడు రోజుల తర్వాత కూడా సెలవుల అనంతరం విద్యార్థి రాలేదని ఉపాధ్యాయులు విద్యార్థి తండ్రి హరికృష్ణకు ఫోన్ చేశారు. అయితే తమ కుమారుడు ఇంటికే రాలేదని తెలపడంతో ఉపాధ్యాయులు శాంతప్రకాశ్‌రెడ్డి, తండ్రి హరికృష్ణతో కలిసి గురువారం నార్పల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ సిబ్బందితో కలిసి సామాజిక మాధ్యమాల ద్వారా ఆచూకీ కోసం ప్రయత్నం చేశారు. ఈనేపథ్యంలో కేసేపల్లి నుంచి యాడికి వెళ్లిన విద్యార్థి చెన్నకేశవస్వామి గుడిలో ఉండగా ఓ పెద్దాయన గుర్తించి అక్కడే ఓ చర్చికి సంబంధించిన ఆశ్రమంలో చేర్పించాడు. సామాజిక మాధ్యమాల్లో చూసిన చర్చి ఫాదర్ విద్యార్థి తండ్రికి ఫోన్ చేసి మీ పిల్లాడు ఇక్కడే ఉన్నాడని సమాచారం అందించారు. విద్యార్థి ఆచూకీ కనుక్కోవడానికి కృషి చేసిన ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డికి విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : కాలవ శ్రీనివాసులు



మహిళకు కరపత్రం అందజేస్తున్న కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

అభివృద్ధిలో పూర్తిగా కుంటుపడిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా చంద్రబాబును సిఎంను చేసుకోవాల్సిన అత్యవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కుడ్లూరు పంచాయతీలోని గుడిసెలపల్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిని గాడిలో పెట్టాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, ఎంపిటిసిలు మల్లికార్జున, గంగాధర్, టిడిపి జిల్లా అధ్యక్షులు నాగలి రాజు, తిప్పేస్వామి, ఆంజనేయులు, సోమలాపురం శంకర్, మకాశి వెంకటేశులు, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షతప్పిన విద్యార్థులు అధైర్యపడొద్దు

ఎపిఎస్ఇఎ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్

అనంతపురం క్రైం : ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. మానసిక ఆందోళనతో కలత చెంది ఆత్మహత్యలకు పాల్పడడం మంచిది కాదన్నారు. ఒక్కసారి ఆలోచిస్తే ఆత్మహత్యల ఆలోచన రాదన్నారు. ఎంతో ఉజ్వల భవిష్యత్ విద్యార్థులకు ఉందని, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. అంతేగాకుండా విద్యా సంవత్సరం నష్టపోకుండా సప్లిమెంటరీ పరీక్ష ఉంటుందన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ

అనంతపురం : భూసార పరీక్షలపై 12 రోజులపాటు శిక్షణ పొందిన ఎస్‌కెయు కెమిస్ట్రీ విద్యార్థులకు జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ శుక్రవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న భూసార పరీక్షలపై ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా 12 రోజుల పాటు విద్యార్థులు నేల ప్రాముఖ్యత, అందులోని క్షార, లవణాలు, ఇతర గుణాల గురించి తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం ఎడిఎ ఎల్.ఆర్.పుష్పలత, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు ఆదిలక్ష్మి, రుమునాబేగం, ఉమామహేశ్వరి, అర్చన, శ్రీనాథ్‌రెడ్డి, నాగేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశమివ్వండి

సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సి డబ్ల్యు సి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం కల్పించాలని సిడబ్ల్యుసి మెంబర్ మాజీ మత్రి రఘువీరారెడ్డి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని కే ఎన్ పల్లి, పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని మాజీమంత్రి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతి గ్రామంలోనూ వైకాపా టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. వచ్చిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేయడం జరిగిందని మరొక్కసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గం మరింత అభివద్ధి చేయడానికి తమ వంతుగా కషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకుడు బలే కట్ట ఈరన్న తన అనుచరులతో మాజీ మంత్రి రఘువ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి సుధాకర్, కన్వీనర్లు మందలపల్లి నాగరాజు, గౌడప్ప, బూదిపల్లి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



'శ్రీసత్యసాయి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-సోమందేపల్లి

పెనుకొండ పట్టణంలోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇంటర్‌లో 70 శాతం, సెకండ్ ఇంటర్‌లో 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పిఎన్.గంగాధర్, ఎఒ కేశవయ్య తెలి పారు. వారు మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో సిఈసి గ్రూపులో కె.అఖిలశౌర్య 472/500 మార్కులతో డివిజన్ స్థాయిలో టాపర్‌గా నిలవగా ఎస్.సాదియా 461/500 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్.భువనేశ్వరి ఎంపిసి గ్రూపులో 971/1000 మార్కులతో మండల్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఫలితాల్లో శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు ప్రిన్సిపల్ గంగాధర్, ఎఒ కేశవయ్య, అధ్యపకులు మురళీకృష్ణ, మల్లికార్జున, బాబు, చైతన్య, రమేష్, జంషీర్‌బాషా, మమత, మహేష్, విద్యార్థులను అభినందించారు.



305 టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరిక

కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సిఎం జగన్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి జనరంజక పాలన అందించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం 14వ వార్డు కౌన్సిలర్ శివ ఆధ్వర్యంలో 90 కుటుంబాలు, 31వ వార్డులో ఇన్‌ఛార్జి తోపుదుర్తి వెంకటరాముడు ఆధ్వర్యంలో 215 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. 14వ వార్డు నుంచి నారాయణస్వామి, రామకృష్ణ, మునాఫ్, రాము, వెంకటప్ప, వెంకటలక్ష్మి, 31వ వార్డు నుంచి బాలగొండ్ల వెంకటరాముడు, పూజారి చౌదయ్య, అంగజాల రామన్న, మల్లెల శ్రీరాములు, రమణ, బంధనాథం శ్రీరాములుతో పాటు మొత్తం 305 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కేతిరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు గజ్జల శివ, తోపుదుర్తి రమణమ్మ, నాయకులు తోపుదుర్తి వెంకటరాముడు, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, కామాటం శేషాద్రిరెడ్డి, శ్రీశైలం అరవిందగౌడ్, బోయ నర్సింహులు, ఉడుముల రాము, వడ్డే శ్రీన, తీర్థాల రమణ, తొండమాల రవి, అమీర్ బాషా, సల్లప్ప, కత్తే పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.


విఆర్‌కు చిలమత్తూరు కానిస్టేబుల్ ?

ప్రజాశక్తి-చిలమత్తూరు

స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ శెట్టిపల్లి పంచాయతీకి పని చేస్తున్న కానిస్టేబుల్‌ను విఆర్‌కి పంపినట్లు సమాచారం. రెండు రోజుల క్రితం హుస్సేన్‌పురం గ్రామంలో అల్లర్లు జరుగుతు న్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ తన జీపులో ఆ గ్రామం వెళ్లి తిరిగి వస్తుండగా ఓ కారు వీరాపు రం రోడ్డు వద్ద అర్ధరాత్రి 1 గంట సమయంలో పోలీసుల కంట పడింది. పోలీస్ సైరన్ మోగించ డంతో ఆ వాహన డ్రైవర్ అనుమానాస్పదంగా అనిపించడంతో ఎస్ఐ తన జీపును అడ్డుగా పెట్టాడు. ఆ సమయంలో జీపును తప్పించుకొని మట్టి రోడ్డుకు తిప్పే క్రమంలో జీపులో ఉన్న శెట్టిపల్లి కానిస్టేబుల్ కంటపడ్డాడు. ఎస్ఐ అతడిని పేరు పెట్టి పిలిచినా నిలబడకుండా వెళ్లిపోయాడు. ఆ వాహనంలో మద్యం బాక్సులు ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడే కొంత దూరంలో వెంకటాపురం గ్రామానికి చెందిన మద్యం కేసుల్లో పలు సార్లు పట్టుబడిన వ్యక్తి ద్విచక్రవాహనంపై ఉన్నాడు. అతడిని ఎస్ఐ ప్రశ్నించగా సమాదానం చెప్పలేదు. అతడు నడుపుతున్న బైక్ శెట్టిపల్లి కానిస్టేబుల్‌ది కావడంతో ఎస్ఐ ఆ కానిస్టేబుల్‌కి ఫోన్ చేయగా అతడు లిఫ్ట్ చేయలేదని తెలుస్తుంది. దీనికి తోడు తర్వాతి రోజు విధులకు రాలేదు. గుట్టుచప్పుడు కాకుండా ఈ విషయాన్ని దాచేందుకు చూశారు. అయితే ఈ విషయం డీఎస్పీ వరకూ చేరడంతో ఆయన వివరణ అడిగినట్లు తెలుస్తోంది. అలాగే కానిస్టేబుల్‌ను విఆర్‌కి పంపినట్లు సమాచారం. ఈ విషయంపై ఎస్ఐ గంగాధర్‌ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అతను అందుబాటులోకి రాలేదు.

కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

ముదిగుబ్బ : పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో శుక్రవారం కూటమి (బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు) నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో హిందూపురం టిడిపి ఎంపీ అభ్యర్థి బికె.పార్థసారధి, కదిరి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని కోరారు. సమావేశంలో రమేష్‌బాబు, ప్రభాకర్‌నాయుడు, తుమ్మల మనోహర్, ఎంపిపి ఆదినారాయణ యాదవ్, అశ్వర్థనారా యణరెడ్డి, రాధమ్మ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హిందూపురం ఎంపి అభ్యర్థి బికె పార్థసారధి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు సన్మానం

ప్రజాశక్తి-కదిరిటౌన్


కందికుంటను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ బిసి సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్ కదిరి నియోజకవర్గ సాధికార సమితి ప్రెసిడెంట్‌గా ఇల్లూరు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కరమల మునికుమార్‌ను నియమించారు. వీరి నియామకానికి సహకరించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ను శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణం, టౌన్ బిసి సెల్ అధ్యక్షులు కేబి.నాగప్ప, కదిరి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు టి.రమణ, సాధికార సమితి పార్లమెంటు సభ్యులు బాపనపల్లి శ్రీరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

పుట్టపర్తిలో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని రాయలవారిపల్లి గ్రామం 13వ వార్డులో శుక్రవారం టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రాష్ట్ర మైనార్టీ సెల్ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, బెస్త చలపతి, సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందజేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉమాపతి యాదవ్, గోవిందు, మధు, వడ్డే తిరుపాల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెలా నిర్వహించే 'సురక్ష మాతృత్వ అభియాన్'లో భాగంగా శుక్రవారం హై రిస్క్ గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఆశ్రిత 72 మంది గర్భిణులను పరీక్షించి ఆరుగురిలో రక్త హీనత ఉన్నట్లు గుర్తించి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్స్ ఇచ్చారు. ఆరుగురిని ఉచిత అల్ట్రా సౌండ్ స్కానింగ్ కోసం కదిరికి పంపారు. వైద్యాధికారి గర్భిణులకు ప్రసవం వరకూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలిపారు. పుట్టపర్తిలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న తలుపుల వాసి గంగిశెట్టి ప్రతి నెలా గర్భిణులు, వారి సహాయకులు, రోగులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మొత్తం 140 మందికి భోజనం ఏర్పాటు చేశారు.


గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న దాత వాసి గంగిశెట్టి

సిఎం జగన్‌ను విమర్శిస్తే సహించం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మసీదు, ఇమామ్, మౌజన్ల డబ్బులు స్వాహా చేసిన నీకు సిఎం జగన్ గురించి మాట్లాడే అర్హత లేదని మండల వైసిపి మైనార్టీ నాయకులు టిడిపి నేత మహబూబ్‌పీరాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై సిఎం జగన్‌ను విమర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. వారు శుక్రవారం ముదిగుబ్బలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక జామి యా, ఆక్సా మసీదుల అభివృద్ధి, ఇమామ్, మౌజన్ల వేతనాల కోసం 2021 నుంచి మంజూరు చేసిన రూ. 10 లక్షలను టిడిపికి చెందిన మహబూబ్ పీరా స్వాహా చేశారని విమర్శించారు. అలాగే మసీదుకు చెందిన రూ. 7.5 లక్షలను ఎందు కు తన ఖాతాలోనే పెట్టుకున్నాడో సమాధానం చెప్పాలన్నారు. మసీదుల అభివృద్ధికి అడుగ డుగునా ఆటంకం కలిగిస్తూ గ్రామంలోని ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నాడని మండిపడ్డారు. టిడిపి హయాంలో కమీషన్లు తీసుకొని సబ్సిడీ మైనారిటీ రుణాలను అనర్హులకు ఇచ్చిన మోసకారి నీవు అన్నారు. ఇకనైనా మసీదు డబ్బులు తిరిగి ఇవ్వడంతో పాటు గ్రామంలో ముస్లింల మధ్య గొడవలు పెట్టడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో వైసిపి మైనారిటీ నాయకులు ఫకృద్దీన్, కొడేకండ్ల హైదర్‌వలి, సలీం, సికిందర్, అజార్, బాషా, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి ముస్లిం మైనారిటీ నాయకులు

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఇంటర్ ఫలితాల్లో ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారని ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 189 మందికి 136 మంది(71.95 శాతం), ద్వితీయ సంవత్సరంలో 117 మందికి 95 మంది(81.02 శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సి పల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపులో అనూష(977), చంద్రికరాణి(967), అక్షయ (963), బైపిసిలో నజీన్(974), మేఘవర్షిణి(964), ఆషా(961) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూపులో జీవన్(467), ఎంఎల్‌డి గ్రూపులో షేష్మా (934), భవ్యశ్రీ(926) మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల ఛైర్మన్ బండివేణుగోపాల్, అధ్యాపకులు అభినందించారు.


అనూష, ఎంపిసి (977)


చంద్రిక రాణి, ఎంపిసి(967)


అక్షయ, ఎంపిసి(963)


నజీన్, బైపిసి (974)

అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన ధర్మవరం జూనియర్ కళాశాల విద్యార్థులు

లేపాక్షి : ఇంటర్ ఫలితాల్లో స్థానిక కెజిబివి విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ నీలిమ తెలిపారు. ఫస్ట్ ఇంటర్ బైపిసిలో 28 మందికి 19 మంది, సెకండ్ ఇంటర్‌లో 15 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫస్ట్ ఇంటర్‌లో ఆశ 350/440, శిరీష 336/440, సెకండ్ ఇంటర్‌లో గాయత్రి 857/1000 మార్కులు సాధించారు. 6వ తరగతి, ఇంటర్ బైపిసిలో అడ్మిషన్స్ కోసం ఈ నెల 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రొద్దం : ఇంటర్ ఫలితాల్లో రొద్దం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ విజయలక్ష్మిబాయ్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో 71 మందికి 25 మంది(35శాతం), సెకండ్ ఇంటర్‌లో 61మందికి 40మంది(66శాతం) ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. సెకండ్ ఇంటర్‌లో ఎంపిసిలో బిఎన్. సాయిభార్గవ్ 961, బైపిసిలో కె.స్వాతి 892, సీఈసీలో సి.ఉమేష్ 679, హెచ్ఈసిలో ఎసి.హరినాథ్ 781 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇంటర్‌లో బైపిసిలో ఎస్.ఇతిక 389, ఎంపిసిలో బి.గోవర్ధన్ 349, సీఈసీలో ఎ.చరణ్ 298, హెచ్ఈసిలో ఎం.అనూష 361, రజని 361 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ(కెజిబివి)లో ఫస్ట్ ఇంటర్‌లో 23మందికి 21 మంది(92శాతం), సెకండ్ ఇంటర్‌లో 19 మందికి 18మంది పాసైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో కె.పావని 438, సెకండ్ ఇంటర్‌లో డి.నందిని 912 మార్కులతో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ నాగరత్నమ్మ తెలిపారు.

జగరాజుపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

పుట్టపర్తి రూరల్ : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సెకండ్ ఇంటర్‌లో ఎంపిసిలో గాయత్రి 941, పుష్పలత 928, లక్ష్మీ 928, కె.శిరీష 908, ఝూన్సీ 889 మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో 57 మందికి గానూ 44 మంది(77శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో పవిత్ర 421, ఎం.జగన్నాథ్‌నాయక్ 417, బైపిసిలో నందిని, బాబు 387, జి.కోమల 326(సీఈసీ), ట. గాయత్రి 368 (బైపిసి) మార్కులు సాధించారు. విద్యార్థుల ను ప్రిన్సిపల్ రమేష్‌బాబు అభినందించారు.

తలుపుల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇంటర్‌లో 83 మందికి గానూ 30 మంది పాసయ్యారు. ఎంపిసి విభాగంలో తేజశ్విని 445, రాజేష్ 354, బైపిసి విభాగంలో తస్లీమ్ 334, రెడ్డిశేఖర 258(సీఈసీ) మార్కులు సాధించారు. సెకండ్ ఇంటర్‌లో వంద మందికి గానూ 60 మంది పాసయ్యారు. సిఈసిలో అరుణ్ కుమార్ 859, సోనీ 807, ఎంపిసిలో సానియా 847, బైపిసిలో అశోక్‌కుమార్ 754 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తలారి అశోక్‌కుమార్ తెలిపారు. కెజిబివిలో విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎస్‌ఓ వై.మోహనమ్మరెడ్డి తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో 28 మందికి 19 మంది, సెకండ్ ఇంటర్‌లో 15 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఆశా 350, శిరీష 336మార్కులు, ద్వితీయ సంవత్సరంలో గాయత్రి 857 మార్కులు, తేజేశ్వరి 942, నిహారిక 846, సుజనాబాయ్ 844 మార్కులు సాధించారు. 6వ తరగతి, ఇంటర్ బైపిసిలో అడ్మిషన్స్ కోసం ఈ నెల 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.








అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన రొద్దం జూనియర్ కళాశాల విద్యార్థులు



విజయకేతనం చూపుతున్న నారాయణ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు

'నారాయణ' విజయకేతనం

ప్రజాశక్తి-హిందూపురం టౌన్

ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని నారాయణ కళాశాల ఎంపిసి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ లక్ష్మణ్, ఎజిఎం కేశవరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఫస్ట్ ఇంటర్‌లో ఎంపిసిలో 470 మార్కులకు గానూ శ్రీహర్షిని 465, సింధు 464, నౌమన్ అహ్మద్ 464, షాజియా ఖానం 463, సాహిత్య 463, సుగంధిని రెడ్డి 463, పూజిత 463, సిరివెన్నెల 462, చైతస్విని 462, శేషసాయి 462, పవిత్ర 461, లిఖిత 461, యశస్విని 461, వెన్నెల 460, హర్షిణి 460, సాయి దీక్షిత 460, మార్కులు సాధించి హిందూపురం పట్టణంలో విజయకేతనం ఎగురవేశారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డీన్ శ్రీనివాస్ రెడ్డి, కోర్-డీన్ బద్రీనాథ్, అధ్యాపకులు పాల్గొన్నారు.


ప్రహర్ష (463),


శిమా సాదియా (461)


జ్యోతి డోరిస్(406)


డింపుల్ (459)

'బాలయేసు' విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ ఫలితాల్లో బాలయేసు కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ శౌరిరెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంతో పాటు అత్యధిక మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసి గ్రూపులో 470 మార్కులకు ప్రహర్ష 463, షిమా సాదియా 461, యోగేష్ 453, బైపిసి గ్రూపులో 440 మార్కులకు జ్యోతి డోరిస్ 406, సిఇసి గ్రూపులో 500 మార్కులకు ప్రియదర్శిని 459, సీనియర్ యంపిసి గ్రూపులో ప్రవీణ్ 962, మధుసూదన్ 948, వైష్ణవి 947 బైపి సి గ్రూపులో సుఫియ సారా 894, సిఇసి గ్రూపులో మొహమ్మద్ యాసిన్ 890, సానియా సుబాని 882 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఫలితాల్లో 400 మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది ఉన్నారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ తో పాటు కళాశాల అధ్యక్షులు బలరామిరెడ్డి, కరస్పాండెంట్ ప్రతాప రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.


ప్రవీణ్(962)

ముదిగుబ్బ మండల టాపర్ యు.ఖాజీమ్

ముదిగుబ్బ : పట్టణంలోని ఎస్‌డిఆర్‌ఆర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న యు.ఖాజీమ్ ఎంపిసి విభాగంలో 826/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అలాగే వర్షిని 805(ఎంపిసి), జితేంద్ర 625(సిఈసి)మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో నిఖిలేశ్వరి 418(బైపిసి) మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇంటర్‌లో జయంతి 738(ఎంపిసి), గంగరాజు 735(బైపిసి), పుష్ప 728(బైపిసి,), ఫస్ట్ ఇంటర్‌లో జస్వంత్ 457(సిఇసి) మార్కులు సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తెలిపారు.


యు.ఖాజీమ్ 826/1000

'బ్లూమూన్' విద్యార్థుల ప్రభంజనం

కదిరి టౌన్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణ సమీపంలోని గంగమ్మ మోరీ వద్ద ఉన్న బ్లూమూన్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం సిఇసిలో ఎం.నిఖితాబాయ్ 475, పిఎస్ నాజియా 463, ఎస్ఎం.యజ్ఞాని 460, ఎస్.శ్రీలత 475, మందాకిని 444, రెడ్డి రాజుల భరణి 481, ద్వితీయ సంవత్సరం సీఈసీలో షిమాపిర్దన్ 914 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసిలో పి.సభాహత్ 425, ఫిర్దన్ 401, ఎస్.కె అఫ్రా 398, మొదటి సంవత్సర ఎంపిసిలో మైథిలి 440, తేజస్విని 434, సారియా సాధిక్ 431, మేఘన 427, సానియా 417, సెకండ్ ఎంపిసిలో షీమా 946, సాయి 907 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. బ్లూమూన్ కాలేజ్ ఛైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఉత్తమ బోధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.


అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన బ్లూమూన్ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థులు

'మంగళకర' విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ





ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఇంటర్ ఫలితాల్లో మంగళకర విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 82శాతం, ద్వితీయ సంవత్సరంలో 87శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. సెకండ్ ఇంటర్‌లో ఎంపిసి విద్యశ్రీ 969, హర్షవర్ధన్ 959, వెంకటేశ్వర్లు 957, బైపిసిలో పల్లవి 956, భవ్యశ్రీ 954, ఎంఇసిలో కె.సంధ్య 846, సిఇసిలోల ఎం.సాగర్ 858 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో ధనుష్, ఎన్.కార్తీక్‌రెడ్డి 448, శశికళ 444, బైపిసిలో బి.రక్షిత 410, సీఈసీలో మహాలక్ష్మి 462, సాయిదీపిక 450 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్ సురేష్ కుమార్, ట్రస్ట్ సభ్యులు ఆర్యప్రకాష్, ప్రిన్సిపల్ జయచంద్రరెడ్డి అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.







పట్టుబడ్డ నగదు చూపిస్తున్న వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం

నగదు స్వాధీనం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని ఎర్రగుంట వై జంక్షన్ వద్ద శుక్రవారం వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బెంగళూరుకు చెందిన మోహన్‌కుమార్ వద్ద రూ. 2,57,000 నగదును గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి చర్య నిమిత్తం కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు. పట్టణంలో ఎవరైనా ఓటర్లకు డబ్బులు, మద్యం, ఏదైనా వస్తువులు పంపిణీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి సమాచారం తెలిస్తే సెల్ నెంబర్ 9440796831కు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పుట్టపర్తి మున్సిపాలిటీలో వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ ఇక నుంచి ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమాల్లో తాము పాల్గొనబోమన్నారు. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు నారాయణరెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, రామకృష్ణ,లక్ష్మీనారాయణ విజయ్ కుమార్, గిరిధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో..

పుట్టపర్తి : కొత్తచెరువు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వాలంటీర్లు రాజీనామా చేశారు. మైలసముద్రం పంచాయతీలో 18 మంది, కొత్తచెరువు మేజర్ పంచాయతీలో నలుగురు రాజీనామా లేఖలను ఎంపిడిఒ సిద్ధారెడ్డికి అందజేశారు.

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

ప్రజాశక్తి-తలుపుల

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, పూల శ్రీనివాస రెడ్డితో కలిసి మండలంలోని ఒబిర్ కొత్తపల్లి, పెనబడివాండ్లపల్లి, ఒబిఆర్‌తండా, గుడార్లగొంది, ఓబుల్‌రెడ్డిపల్లి, గరికపల్లిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్థానిక నాయకులతో కలిసి గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలంటే మరోమారు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందన్నారు. అందుకే అన్ని సామాజిక వర్గాల వారు వైసిపికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. చంద్రబాబు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని వెల్లడించారు. టిడిపి ఎన్ని కుట్రలు పన్నినా వైసిపి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

వైసిపికి సింగిల్ డిజిట్ సీట్లే : చిలకం



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి సీట్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమి భయంతో వైసిపి నేతలు మా అధినేత పవన్‌కల్యాణ్‌పై నోరు పారేసుకుంటున్నారన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే జనసేన, టిడిపి, బిజెపి కూటమిగా ఏర్పడ్డాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానన్నారు. జనసేనను వీడిన నాయకులు పవన్‌కల్యాణ్‌ను పొగిడిన నోటితోనే తిట్టడం మంచిది కాదని, వారు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు. వైసిపిని ఇంటికి సాగనంప డమే జనసేన పార్టీ లక్ష్యమన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-రొద్దం

ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మండల నాయకులు అన్నారు. వారు శుక్రవారం మండలంలోని రాచురు, నాగిరెడ్డిపల్లి, నారినాగేపల్లి గ్రామాల్లో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై అందరికీ అవగాహన కల్పించారు. ఎంపీగా బికే.పార్థసారథిని, ఎంఎల్ఏగా సవితమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చంద్రమౌళి, చిన్నప్పయ్య, టైలర్ ఆంజనేయులు, అశ్వర్థనారాయణ, గౌరాజుపల్లి నారాయన, నాగరాజు, చిన్న వీరన్న, పుల్లప్పపాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న విద్యార్థులు

వాలంటీర్లు టిడిపిలో చేరిక

పుట్టపర్తి : బుక్కపట్నం మండలంలోని గసిగవారిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వాలంటీర్లతో పాటు 10 వైసిపి కుటుంబాలు శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి పల్లె టిడిపి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి టిడిపిలో చేరా మని తెలిపారు. చేరిన వారిలో వాలంటీర్లు రవి, సూరి, రమణ, లక్ష్మీపతి, ఓబుళపతి, శ్రీనివాస్‌రెడ్డి, తది తరులు ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పుట్టపర్తి : కొత్తచెరువు పట్టణంలోని కమ్మపాల్యంకు చెందిన మాజీ ఎంపిపి చౌదరి సత్రీమణి నాగలక్ష్మమ్మ వర్ధంతి వేడుకలను వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె కుమారుడు డాక్టర్ పివి రాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని పివిపి కాంప్లెక్స్ వద్ద 300 మంది పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమెకు నివాళు లర్పించారు. కార్యక్రమంలో పివి జయప్రకాష్, పివి.ప్రభాకర్, మెడికల్ స్టోర్ సుబ్రహ్మణ్యం, శివ, కళ్యాణ్, సోహెల్, రామచంద్ర, కేశవరెడ్డి పాల్గొన్నారు.

మా మధ్య విభేదాలు లేవు

ప్రజాశక్తి-గోరంట్ల

గోరంట్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి సరోజనాగేనాయక్, ఉపసర్పంచి రాజారెడ్డి శుక్రవారం మంత్రి ఉషశ్రీ చరణ్ సమక్షంలో రాజీ అయ్యారు. ఉప సర్పంచి రాజారెడ్డి మాట్లాడుతూ కొంత మంది ప్రోద్భలంతో సర్పంచి సరోజనాగేనాయక్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రూ. 4 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలు చేశానని, అవి వాస్తవం కాదని రాజారెడ్డి తెలిపారు. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవని రాజారెడ్డి తెలిపారు. సర్పంచి సరోజ నాగేనాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయంలో అవినీతి జరగడానికి వీల్లేదని, అభివృద్ధి చేసినా, ఖర్చు చేసినా నిధులు రికార్డుల్లో నమోదు చేస్తామన్నారు. గ్రామపంచాయతీలో ఎలాంటి గోల్‌మాల్ జరగలేదన్నారు. ఉప సర్పంచి రాజారెడ్డి, పాలకవర్గం సభ్యులను కలుపుకొని గోరంట్ల గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచి సరోజనాగేనాయక్ తెలిపారు.

సైకిల్ గుర్తుకు ఓటేయండి

కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-గాండ్లపెంట

రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కోరారు. ఆయన శుక్రవా రం మండలంలోని కటారుపల్లి, గొల్లపల్లి, దాసరిపల్లి, కటారుపల్లి క్రాస్, గజ్జలవారిపల్లి, దోరణాల, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అరాచక వైసిపి పాలనను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సి.కొండయ్య, ఎ.వెంకట రమణారెడ్డి, డి.గంగరాజు, సర్పంచి శివప్పనాయుడు, ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, ప్రసాద్, పి.కేశవరెడ్డి, పి.రామాంజిల్‌రెడ్డి, అక్రమ్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి : స్థానిక 33/11 కెవి సబ్ స్టేషన్, సిరివరం ఉప కేంద్రం లైన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ అంతరాయం ఉంటుం ది. కావున కొండూరు, కంచిసముద్రం, చోళసముద్రం, కల్లూరు, బిసలమానేపల్లి, సిరివరం, కోడిపల్లి, విభూదిపల్లి, మనేపల్లి, నాగేపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలని ఎఇ వెంకటేశులు ఓ ప్రకటనలో తెలిపారు

కూటమి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. బుక్కపట్నంలో శుక్రవారం ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తేనే రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి సాధ్యమని, రాష్ట్ర ప్రగతి, భావితరాల భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, సాకే యశోద, జంగం వెంకటరాముడు, బాలు, లావణ్యగౌడ్, గోపాలపురం గంగాధర్, దేవిశెట్టి రామాంజి, సుధీర్, మంజునాథ్, అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంచమ జ్యోతుల ఉత్సవం

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక పాతఊరులో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల ఉత్సవం శుక్రవారం ఆల య కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మ వారిని దర్శించుకోవడం కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ కమిటీ పెద్దలు డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యు లు వేకువజామున 3 గంటలకు పంచమ జ్యోతులను గ్రామ వీధుల్లో భజన చేస్తూ ఊరేగించారు. అమ్మవారిని మంత్రి ఉషశ్రీ చరణ్, పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డిసి ఈశ్వరయ్య, డిసి నారాయణస్వామి, డిసి వెంకటేష్, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి అశోక్, ఉప సర్పంచి వేణు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

ముదిగుబ్బ : మండలంలోని గరుగుతండా అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ స్థావరాలపై శుక్రవారం సెబ్ అధికారులు దాడులు చేశారు. దాడుల్లో 870 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సెబ్ సిఐ గురుప్రసాద్, డిటిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పుట్టపర్తి నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చలి పుల్లయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. సైకిల్ రావాలి బస్సుయాత్ర కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం విచ్చేయుచున్న బాలకృష్ణకి పల్లె రఘునాథ్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు నల్లమాడ మండలం బొగ్గలపల్లి గ్రామంలో ఘన స్వాగతం పలికే కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు కొత్తచెరువు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బాలయ్య ప్రసంగిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి నందమూరి అభిమా నులు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'స్పేస్' కళాశాలకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కదిరి రూరల్ మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు అడ్వైజర్ ప్రశాంత్, కరస్పాండెంట్ కిరణ్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ సి.సంతోష్‌కుమార్ 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ సాధించాడు. పి.గణేష్, హెచ్.ఎస్.రాఫియా ఫిర్దోస్ 461, ఎంఎస్.సానియా 459, వేదాంత్ 459, ఎంఎస్.ఫిర్దోస్ 450 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గానూ ఎం.దినేష్ 431 మార్కులతో కదిరి టౌన్ టాపర్‌గా నిలిచాడు. కౌసర్ 421, ఆలీషా 414, ఆసిఫా 410 మార్కులు సాధించారు. సిఈసి విభాగంలో బల్కీష్, అభిషేక్‌రావు 419 మార్కులతో కదిరి పట్టణ టాపర్లుగా నిలిచారు. సెకండ్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ నాఫియా 978 మార్కులుతో కదిరి టౌన్ టాపర్ గా నిలిచింది. కీర్తన 926, అజ్రా 925, గాయత్రి 923 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ పి.యశ్వంత్‌కుమార్ 948, రూఖియా అంజూమ్ 925 మార్కులతో టౌన్ టాపర్లుగా నిలిచారు. సిఈసి విభాగంలో కిరణ్ కుమార్ 950 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచాడు. ఎంఎస్.ప్రశాంత్, ఎంఎస్.కిరణ్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు మించి స్పేస్ కళాశాలలో నాణ్యమైన విద్యనందిస్తున్నామనడానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు.

ఎంపిసిలో సి.సంతోష్‌కుమార్‌కు స్టేట్ థర్డ్ ర్యాంకు


సి.సంతోష్‌కుమార్-465


పి.గణేష్-461


రాఫియాఫిర్దోస్ -461


ఎంఎస్.సానియా-459


కౌసర్-421


నాఫియా-978


ఎం.దినేష్-431


కిరణ్‌కుమార్-950





అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన శ్రీసాయికృప విద్యార్థులు

'శ్రీసాయి కృప' విజయదుందుభి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని శ్రీసాయికృప జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయదుందుభి మోగించారని కరెస్పాండెంట్ కృష్ణతేజ, భగవంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారని తెలిపారు. ఫస్ట్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎస్.వేమంత్ 463, ఎం.హేమంత్ 462, ఎస్.ఆయేషా 459, బి.యశ్వంత్ 458, ఎన్.నితిన్‌సాయి కుమార్‌రెడ్డి 458, డి.శ్వేత 407, పి.మంజునాథ్ 456, బి. వినోద్ 456, ఎస్. సర్పరాజు 451, ఎస్. లక్ష్మి 450, సిఇసి విభాగంలో జి.రవి 472, జి.వెన్నెల 468 మార్కులు సాధించారని తెలిపారు. సెకండ్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కే.వికాస్ 984, ఎం.వర్షాంజలి 981, ఎస్.అస్రాఫ్ వలి 979, ఈ.అరుణ కుమారి 976, ఎస్.కృష్ణ కౌశిక్ 974, బి.పుష్ప 972, లాస్యశ్రీ 972, టీ.లిఖిత 971, డి.తేజేశ్వర్ 970, ఏ. శిరీష 966, వి.అభిరామ్ 964, సిఇసి విభాగంలో పి.సంతోష్ కుమార్ 950 మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించారు.









ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీసాయికృప విద్యార్థులు

ఎద్దులవాండ్లపల్లితండాలో తాగునీటి ఎద్దడి

నల్లమాడ : నల్లమాడ పంచాయతీలోని ఎద్దులవాండ్లపల్లితండాలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామా నికి తాగునీరు సరఫరా చేసే బోర్లు ఎండిపోవడంతో 3 నెలలుగా ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేసినా ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం సర్పంచి ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నా పూర్తి స్థాయిలో సరిపోవడం లేదని పేర్కొంటున్నారు. గతంలో గ్రామానికి సత్యసాయి నీటి పథకం ద్వారా నీరందేదని, నాయకుల స్వార్థానికి ఆ పథకం నీటి సరఫరా కూడా నిలిచిపోయిందని వాపోయారు. వెంటనే అధికా రులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేనిచో ఖాళీ బిందెలతో ఆందోళన లు చేస్తామని తండావాసులు పేర్కొంటున్నారు.


విజయకేతనం చూపిస్తున్న సువర్ణభారతి విద్యార్థులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

'సువర్ణభారతి' ఆల్ టైమ్ రికార్డు

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ ఫలితాలల్లో పట్టణంలోని సువర్ణ భారతి కళశాల విద్యార్థులు ఆల్ టైమ్ రికార్డు సృష్టించినట్లు ప్రిన్సిపల్ నీలకంఠరెడ్డి, ఎఒ అనిల్‌కుమార్ తెలిపారు. సీనియర్ బైపిసిలో 1000 మార్కులకు గాను నేహ ఆఫ్రీన్ 982, ఎంపిసిలో పల్లవి 977, నవ్యశ్రీ 976, ఎంఈసిలో గోయల్ ఉజ్వల్ 955, సిఈసిలో ఫలక్ 952, జూనియర్ ఇంటర్ లో ఎంపిసి 470 మార్కులకు గాను అమూల్య 463, తేజశ్విని 462, నిహారిక 462, బైపిసి లో 440 మార్కులకు గాను చంద్రకళ 428, ఎంఈసిలో 500 మార్కులకు గాను మైత్రి 481, సిఈసిలో 500 మార్కులకు గాను నుస్రత్ బాను 477 మార్కులను సాధించడంతో పాటు కళాశాలలో అన్ని గ్రూపులలో విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఆల్‌టైం రికార్డు సృష్టించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్, ఎఒ అనీల్, అధ్యాపకులు అభినందించారు.


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఎల్ఆర్‌జి ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి

'ఎల్ఆర్‌జి' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ ఫలితాల్లో ఎల్ఆర్‌జి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో 1000 మార్కులకు గాను కే.భార్గవి 988, ఎం సామి మైథిలి 986, కే జాహ్నవి 980, బైపిసిలో 1000 మార్కులకు గాను కే తామా హఫ్సా ఖానం 981, పి హర్షికా రెడ్డి 980, అల్ తౌహిద్ ఖతిజ 9799, ఎంఈసిలో 1000 మార్కులకు గాను కే డింపుల్ 963, జి భాను రేఖా 956, సి వైష్ణవి 938, ఎరుకుల లక్ష్మి 941, మౌనిక 930, కిరణ్ కుమార్ నాయక్ 928, జూనియర్ ఇంటర్ లో ఎంపిసిలో 470 మార్కులకు గాను రంగ స్వామి 465, చందన ప్రియ 464, అభిషేక్ 463, బైపిసిలో 440 మార్కులకు గాను అనన్య 435, తనూషా 432, ఎంఈసిలో 500 మార్కులకు గాను వికాస్ 488, తమృత 478, తరుణ్ 476, సిఈసిలో 500 మార్కులకు గాను అశ్విని 487, అఫ్రీన్ కౌసర్ 468, శరణ్య 463 మార్కులను సాదించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సెక్రటరీ బాల సుందరం, ఏఓ సంజీవరెడ్డి, పాఠశాల హెచ్ఎం ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

టిడిపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారంనియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. పసుపు జెండాలు పట్టుకొని కార్యకర్తలు ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలను ఎండగట్టడమే బైక్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల హెడ్ క్వార్టర్స్ మీదుగా బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. సంపూర్ణ మద్య నిషేధం చేస్తానన్న సిఎం జగన్ మోసం చేశాడన్నారు. ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పపై కర్నాటక మద్యం కేసులో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. త్వరలో ఆ ఎఫ్ఐఆర్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

ర్యాలీలో అపశృతి.. ఒకరి మృతి

టిడిపి బైక్ ర్యాలీలో అపశృతి చోటుచేసుకుంది. అమరాపురం మండలంలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త సతీష్ మృతి చెందాడు. బైక్ ర్యాలీ మడకశిర పట్టణ సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద వెళ్తుండగా సతీష్ డివైడర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శిమచి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఆర్థిక సాయం అందజేశారు. గుండుమల వెంట అగళి జడ్పిటిసి ఉమేష్, అమరాపురం మండల కన్వీనర్ గణేష్, ప్రధాన కార్యదర్శి జయరామప్ప, రైతు సంఘం అధ్యక్షుడు మంజునాథ్ ఉన్నారు.


టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

మడకశిర రూరల్ : ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్యకర్తను స్థానికులు 108లో మడకశిర ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వ్యక్తిని పరామర్శించి, మృతునికి నివాళులర్పించారు. గాయపడిన వ్యక్తిని హిందూపురం ఆసుపత్రికి తరలించారు. అతడి కుటుంబ సభ్యులకు ఈరన్న ఆర్థిక సాయం అందజేశారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
శనివారం 14
ఏప్రిల్ 2024

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీవిజన్' ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో స్థానిక అశోక్‌నగర్‌లోని శ్రీవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో పర్వానాభాను ఎంపిసిలో 453 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ఎం.రూపశ్రీ 445, ఎస్.హర్షిసాధ్వి 442, బి.సౌమ్య 434 మార్కులు సాధించారు. సెకండియర్ ఫలితాల్లో అనుష్కా దీక్షిత్ ఎంపిసిలో 977 మార్కులు సాధించింది. కె.నాగరాణి 971, జి.తనూజా 957, ఎస్.ఉమేష్ నాయుడు 898(సిఇసి) మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్‌లో 80 శాతం, సెకండియర్‌లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శంకరయ్య, కరస్పాండెంట్ బి.కొండప్ప, కళాశాల ఇన్‌ఛార్జి పాపన్న తెలిపారు.



రైటప్ విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిజన్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు



విజయ చిహ్నం చూపుతున్న శ్రీ వివేకానంద కళాశాలల అధినేత రవీంద్రచౌదరి, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు

'శ్రీ వివేకానంద' ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించి సత్తాచాటినట్లు విద్యాసంస్థల అధినేత శ్రీ కొత్తపల్లి రవీంద్రచౌదరి తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో కె.మంజునాథ్ 467 మార్కులు సాధించారు. డి.గురుకిరణ్ 465, వి.హరికిరణ్ 465, జి.వినీల్‌కుమార్‌రెడ్డి 464, ఎం.రాజేష్ 464, ఎం.రాంప్రకాష్ 464, జి.హనుమంత 463, ఎం.నగేష్ 463, ఎస్. అభిలాష్ 463, కె.శ్రీకాంత్‌రెడ్డి 463, బి.పల్లవి 463, బైపిసిలో పి.పోషన 434, టి.రేణుక 430, సిఇసిలో పి.అంకిత మునెప్ప 487, పి.జోస్న 484, సి.మమత 482 మార్కులు సాధించారు. ఎంపిసిలో 460 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు, 450 పైన 53 మంది విద్యార్థులు మార్కులు వచ్చాయి. ఏ గ్రేడ్‌లు 821, బి గ్రేడ్‌లు 258 మంది సాధించారు. రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో ఎస్.అలీషా 983ు, ఎం.జాహ్నవి 982, బైపిసిలో డి.కావేరి 965, జి.భాను 964, ఎం.అకీలా 964, ఎస్.హరికృష్ణ 964, సిఇసిలో ఎస్.హర్షిత 964 మార్కులు సాధించారు. మొత్తం ఏ గ్రేడులు 386, బి గ్రేడులు 308 మంది కి వచ్చాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలల అధినేత కొత్తపల్లి రవీంద్ర చౌదరి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవివేకానంద విద్యా సంస్థల అధినేత కొత్తపల్లి రవీంద్రచౌదరి, ప్రిన్సిపాళ్లు ఎం.లక్ష్మీనారాయణ, ఎం.రాజగోపాల్‌నాయుడు, జె.వి.రమణ, జి.బ్రహ్మానందరెడ్డి, ఎం.సంజీవరాయుడు, మెస్ ఇన్‌ఛార్జి ఎ.మురళీధర్, ఏఓ రాఘవేంద్రరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'గ్లోబల్' సత్తా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఇంటర్ ఫలితాల్లో నగరంలోని టివి టవర్ దగ్గర ఉన్న గ్లోబల్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు అత్యధిక మార్కులతో 91 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి విభాగంలో ఎస్.స్పందన 463, జి.భావ్యశ్రీ 463, జి.అశ్రిత 463, బిఎ.నహియా 461, పి.హంసితా 460, ఎపి.నీతు 460, పి.హారిక 460, పి.హేమసుధ 460 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. అతి సాధారణ విద్యార్థులతో ఎంపిసి, బైపిసి విభాగాల్లో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలోనూ మంచి ఫలితాలు రావడం తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డి.నిర్మల అన్నారు.



స్పందన 463 భావ్యశ్రీ 463 అశ్రిత 463 నహియా 461
హింసితా 460 నీతు 460 హారిక 460 హేమసుధ 460

'నారాయణ' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి అత్యధిక మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 465 మార్కులు 11 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో ఏ.త్రైత 991, కె.అవినాష్ 990, భవ్యసాయి 989, బైపీసీలో సాయి ఈశ్వర్‌రెడ్డి 986 సాధించారు. జూనియర్ ఇంటర్ విభాగంలో 465 మార్కులకుపైన 11 మంది, 460పైన 106 మంది, 450పైన 318 మంది, 400పైన 543 మంది మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధనా సిబ్బందిని అనంతపురం కోర్ డీన్ బికె.బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ డీన్ వెంకట్‌నారాయణ, డీజీఎం వెంకటరామిరెడ్డి, ఏజీఎంలు హరిప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, కేశవరెడ్డి, ప్రిన్సిపాళ్లు రవిశంకర్‌రెడ్డి, హిమబిందు, శిఖామణి, జయలక్ష్మి, శ్రీధర్‌బాబు, ఈశ్వరి, ఓబనగౌడ్ అభినందనలు తెలిపారు.



విజయకేతనం చూపుతున్న నారాయణ కళాశాల విద్యార్థులు, సిబ్బంది



ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

'విజ్ఞాన్' విజయయాత్ర

ప్రజాశక్తి-అనంతపురం

17ఏళ్లుగా అనంతపురంలో అగ్రగామిగా వెలుగొందుతున్న 'విజ్ఞాన్' విద్యాసంస్థ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ ఎం.శివశంకర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎం.అమిష్ సత్యశర్య 463, గిరిధర్ కుమార్, 447, గణేష్‌కుమార్, 441, కౌషల్య 439, ధరలక్ష్మి 435, సిఇసి విభాగంలో మధు 400, 400 మార్కులకుపైన 36 విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో అక్షయరెడ్డి, 982, సాయిరామ్ శ్రీపాద 965, ఎన్.సిద్ధార్థ 959, బాలకృష్ణ 958, లక్ష్మీమునేశ్వర్, 957, హర్షద్ 951, సంఘీత, 945, సీనియర్ బైపిసిలో మధులత 895తోపాటు సీనియర్ ఇంటర్ విభాగంలో 900 మార్కులపైన 41 మంది విద్యార్థులు. అత్యధిక మార్కులను సాధించారు. విద్యార్థులను విజ్ఞాన్, సాయివిజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాళ్లు ఎ.రమాదేవి, కె.తులసీదాస్, సిబ్బంది అభినందించారు.




విజ్ఞాన్ విద్యార్థుల విజయ దరహాసం

'శ్రీసాయి' ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో స్థానిక శారదానగర్‌లోని శ్రీసాయి జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో కె.స్వాతి 981, పి.నిహారిక 980, ఎన్.హరిదీపిక 974, యు.చందన 972, ఎం.ప్రతిమ 966, బి.లక్ష్మి 963, బైపీసీ విభాగంలో డి.అనిత 965, ఆర్.భావన 959, నవిత 932 మార్కులతో టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో నిహారిక 441, వి.స్నేహలత 427, యు.నక్షత్ర 424, పి.శ్యాలిని 424, బైపీసీ విభాగంలో యు.హారిక 423, పి.తేజస్విని 417 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అధ్యాపకులు, తల్లితండ్రులను విద్యాసంస్థల కరస్పాండెంట్ మాధురీ రాజేశ్వరరావు అభినందించారు.



కె.స్వాతి 981 పి.నిహారిక 980 ఎన్.హరిదీపిక 974
యు.చందన 972 ఎం.ప్రతిమ 966 బి.లక్ష్మి 963



స్నేహలత 427 హారిక 423 శాలిని 424 నక్షత్ర 424 తేజస్విణి 417

ఇంటర్ ఫలితాల్లో 'నలంద' విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ సీనియర్ ఫలితాల్లో స్థానిక నలంద కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎంపిసి విభాగంలో ఎం.లోకేశ్వరి 978 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. కె.పవనకుమారెడ్డి 977, డి.భవ్య 975, వి.జ్యోతి 970, జె.హైందవి 969 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఖాజీబాబు తెలిపారు. అదేవిధంగా ఎంఇసి విభాగంలో పి.నాగసమన 967, ఎన్.నందిని 959, డి.చరిత 953, సిఇసిలో బి.లతశ్రీ 960, కె.జ్యోతి 943, టి.ఆర్.ఐశ్వర్య 940, బైపిసిలో వై.వైష్ణవి 960, పి.అల్పియ వర్శిత 952, పి.దీప్తిశ్రీ 944 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే స్థానిక చంద్రప్రియ అపార్ట్‌మెంట్‌లోని నలంద జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.నిహారిక 463 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. కె.శివానందరెడ్డి 462, జి.షణ్ముఖి 461, పి.హర్షితాచౌదరి 460, కె.సాయిఅక్షయ్ 460 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసిలో టి.పల్లవి, దీక్షిత 422, బి.ఇందు 420, ఎంఇసిలో బి.శబరీనాథ్ 482, డి.ఫర్జన 475, జి.హర్షవర్ధన్ 472, సిఇసిలో టి.నివేదిత 472, బి.పల్లవి 462, ఎన్. భారతి 459 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, కృషి చేసిన అధ్యాపకులు, తల్లితండ్రులను నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ అట్లూరి విజయబాబు, ఎపి, కర్ణాటక రీజినల్ హెడ్ కేతినేని మాధవరావు అభినందించారు.



విజయకేతనం చూపుతున్న నలంద కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు



జూనియర్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు



సీనియర్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు

శ్రీచైతన్య కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో షేక్ అబ్దుల్‌నజీర్ 465 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచాడు. ఇదేవిధంగా 460కిపైగా 9 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో విజయనగరం మనోజ్ఞ 434, కురుబ శిరీషా 434, షాబాజ్ 434 మార్కులు సాధించారు. అలాగే 430 మార్కులకుపైగా 8 విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో జింకా వర్షిత పద్మశాలి 983, బైపిసిలో సానియా కణం 982 సాధించారు. అలాగే 980 మార్కులకుపైన ఐదురుగు సాధించారు. జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు కళాశాల ఎజిఎం మురళీకృష్ణ, ప్రిన్సిపాళ్లు ఆంజనేయులు, దుర్గేశ్, కిషోర్‌కుమార్, రవికుమార్, కళాశాల సిబ్బంది అభినందించారు





ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

శ్రీవికాస్ విజయఢంకా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో శ్రీవికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఓ.పూజిత (ఎంపిసి) 987, ఎన్.భావనారెడ్డి 983, ఎస్.వసుధశ్రీ 980, పి.భానుప్రకాష్ 975, వి.వినీషా 974 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసిలో జి.రతన్‌సాయి మారుతి 459, పి.ప్రణయ స్మృతి 455, ఎన్.సూర్యతేజ 454, ఆర్.రామ్‌చరణ్ 448, డి.కౌశిక్ 445, బి.జాహ్నవి 445 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్‌లు కె.విజయభాస్కర్, కె.సుబ్రమణ్యం, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

జెఎన్‌టియు బీ.ఫార్మసీ ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీ.ఫార్మసీ 2వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్19) రెగ్యులర్, సప్లిమెంటరీ, 2వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ, 2వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ, ఫార్మా-డి 5వ సంవత్సరం (ఆర్17) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఫార్మా-డి. (పి.బి.) 3వ సంవత్సరం (ఆర్17) రెగ్యులర్ పరీక్ష ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్జామినేషన్ బి.చంద్రమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

ఆత్మకూరు : సిఎంఎస్‌ఎంఎ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బి.యాలేరు గ్రామంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సబిహాసుల్తానా, సిహెచ్‌ఓ, సూపర్‌వైజర్, తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

అనంతపురం క్రైం : జిల్లా కేంద్రంలోని పాత ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం పరిశీలించారు. అదేవిధంగా శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల, ఎస్‌ఎస్‌బిఎన్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. నిరంతరం బందోబస్తు చేపట్టే గార్డు పాయింట్, సిసి కెమెరాలు, తదితర విషయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మీనారాయణరెడ్డి, అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, త్రీటౌన్ ఎస్‌ఐ గోపాలుడు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఇవిఎం స్ట్రాంగ్‌రూమ్‌లను పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్‌బాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా భద్రతా ఏర్పాట్లపై బిఎస్‌ఎఫ్, పోలీసు సిబ్బందితో విచారించారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ అమిత్‌బర్దర్

ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం.రుద్రాక్షి తెలిపారు. విద్యాలయంలో 37 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జి.గౌతమి 956 మార్కులు సాధించినట్లు తెలిపారు. నర్సింగ్ కోర్స్ (ఎంపీ హెచ్డబ్ల్యూ (ఈ)) మొదటి సంవత్సరం 36 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. వై.స్పందన 460, పి.సుస్మిత 459 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను కేజీబీవీ హెచ్‌ఎం ఎం.రుద్రాక్షి, అధ్యాపకులు జి.మధు ప్రియాంక,బి.శ్యామల,డి. దాదాభి, ఎస్.మున్వార్ బేగం, తదితరులు ప్రశంసించారు.

పుట్లూరు : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరంలో 73.53, 2వ సంవత్సరం 78.95 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో ఎంపిసి ఇంటర్ సీనియర్ విభాగంలో ప్రవీణ్ 951, జూనియర్ ఇంటర్ సిఇసిలో జోష్ణ 460 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

నార్పల : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 60శాతం, జూనియర్ ఇంటర్‌లో 51 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ బాలప్ప తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో రోషిణి 883 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఎంపిసిలో కీర్తన 841, బేలుహా 826, జూనియర్ ఇంటర్ సీఇసిలో సాయికుమార్ 432, ఎంపిసిలో మోహన్‌రెడ్డి 438, బైపీసీలో లహరి 365 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 38 మందికి 23 మంది, ద్వితీయ సంవత్సరంలో 16 మందికి11 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నిర్మల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపప్పూరు : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 90.5 శాతం, ప్రథమ సంవత్సర ఫలితాల్లో 45శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఎంపిసిలో గణేష్ 947, డి.జగదీష్ 836, టి.జయలక్ష్మి 803, సిఇసిలో టి.సింధు 892, డి.రేఖ 790, కే రేణుక 759 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ సిఇసిలో పవన్‌కుమార్ 445, ఎ.హాజీ 386, టి.మౌనిక 376, ఎంపిసిలో నందగోపాల్ 346 మార్కులు సాధించినట్లు తెలిపారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ ఫెర్రర్ ఫాదర్ జూనియర్ కళాశాలలో 227 మంది సీనియర్ ఇంటర్ పరీక్షలు రాయగా 204 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నక్క మోహన్‌కుమార్ తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 109 మందికి 107 మంది పాసైనట్లు తెలిపారు. వీరిలో మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన రైతుకూలీ కుటుంబంలో పుట్టిన కె.మహంతి 922 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఉద్దేహాల్ గ్రామానికి చెందిన మొహమ్మద్ అదిల్ రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

రాయదుర్గం : ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో రాయదుర్గంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దండు విజయభాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 167 మంది పరీక్ష రాయగా 114 మంది పాసైనట్లు తెలిపారు. బైపీసీలో కె.నాయిల ఫిర్దోస్ 963, డి.కమోద్‌కవార్ 931, షాఫియా సిద్ధికీ 923 మార్కులతోనూ టాపర్లుగా నిలిచారన్నారు. ఎంపిసి విభాగంలో డి.రాఘవి 914, ఆర్ట్స్ విభాగంలో వై.అనూష 903 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 240 మందికి 73 మంది పాసై 30 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బైపీసీలో ఏ.తస్లీమ్ 408, ఎస్.జయశ్రీ 399, ఎంపీసీలో ఎస్.తద్విన్ 333, బి.భారతి 324, ఆర్ట్స్‌లో బి.నందిని 423, ఎన్.కృష్ణమీ 419, ఎం.పుష్పాంజలి 410, బి.పవిత్ర 374 మార్కులతో పాసైనట్లు తెలిపారు.

శింగనమల : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 36 మందికి 21 మంది పాసై 58శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మహమ్మద్‌రఫీ తెలిపారు. సీనియర్ ఇంటర్ సిఇసిలో వినోద్‌కుమార్‌నాయక్ 890, సిఇసిలో ఎం.శ్రీహర్ష 856 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇక జూనియర్ ఇంటర్‌లో 27 మంది విద్యార్థులకు 10 మంది పాసై 37 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిలో సిఇసిలో పి.కీర్తన 445, వి.అనుషా 393 మార్కులు సాధించినట్లు తెలిపారు.

వజ్రకరూరు : ఇంటర్ ఫలితాలలో ఉరవకొండ, విడపనకల్ మండలాల కెజిబివిలతోపాటు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉరవకొండ కెజిబివిలో ఇంటర్ మొదటి సంవత్సరం 74, ద్వితీయ సంవత్సరం 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఆర్.భార్గవి 462, జి.శిరీషా, 449, సీనియర్ ఇంటర్‌లో టి.మేఘనశ్రీ 899, ఆర్.శ్రావణి 888 మార్కులు సాధించారు. అదేవిధంగా విడపనకల్ కెజిబివిలో జూనియర్ ఇంటర్‌లో ఆర్.రాధిక 351, ఎస్ తస్లీమ్ బి.343, ఆర్.అనూషబాయి 326, సీనియర్ ఇంటర్‌లో ఎం.కళ్యాణి 815, ఎస్.శైలజ 793, ఆర్.హేమలత 764 మార్కులు సాధించారు. ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ సిఈసిలో అనిల్‌కుమార్ 916 సాధించి టాపర్‌గా నిలిచాడు. జూనియర్ ఇంటర్‌లో ఉప్పర హర్షవర్ధన్ ఎంపీసీలో 450 మార్కులు, సెరికల్చర్ గ్రూపులో ఎస్.అంజలి 481 మార్కులు సాధించారు.

పామిడి : మండల కేంద్రంలోని ఎపి మోడల్ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 54శాతం, సీనియర్ ఇంటర్‌లో 73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో అశ్విని 888, లిఖిత 868, గౌతమి 867 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే కెజిబివిలో సుమలత 879, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనజ 869 మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఎన్నికలపై ప్రజలను చైతన్యం చేయాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంతకల్లు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి (ఎన్‌డిఎ) అభ్యర్థుల మోసపూరిత మాటలపై ప్రజలను చైతన్యం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం స్థానిక సిఐటియు కాలనీలో పార్టీ ముఖ్య నాయకులతో సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం వైఖరి అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా నాయకులు, సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలతో ఈనెల 14న సిఐటియు కాలనీలో జనరల్ బాడీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ హాజరు కానున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారాలు చేపట్టిన తర్వాత దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లకుండా తిరోగమనం వైపు తీసుకెళుతున్నారన్నారు. ముఖ్యంగా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పనంగా అప్పజెప్పే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇక రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, కరువు మండలాల సహాయక చర్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటివి కల్పించకపోవడంతో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. నియోజకవర్గంలో స్పిన్నింగ్ మిల్లు తెరిపించడంలో, నూతన పరిశ్రమలు తేవడంలో, గుత్తిలో నీటి సమస్య, పామిడిలో టెక్స్‌టైల్ పార్కు, రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామంలో ఉన్న చెరువులకు నీరు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. ఆయా సమస్యల సాధనకు వచ్చే ఎన్నికల్లో నిలబడే వామపక్ష పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శులకు సభ్యులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, జగ్గలి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు రామునాయక్, జాకీర్, రాజు, షాషా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు